విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలి

● లెక్చరర్ల సంఘం క్యాలెండర్, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

లెక్చరర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట టౌన్, జనవరి 12 : తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం-475 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అలాగే తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీని శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, సూర్యాపేట డీఐఈఓ కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి కృషి చేయాలని, అడ్మిషన్ల శాతం పెంచి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో డీఈఓ అశోక్, సూపరింటెండెంట్ నర్సింహా, టీజీజేఎల్ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గునగంటి వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్.కృష్ణ, నాయకులు దశరథ, వెంకన్న, నరేందర్, లక్ష్మయ్య, రమేశ్, వెంకటేశ్వర్లు, సునీల్, టీయూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఉట్కూరి జానకిరాములు, ధరణికోట రవికుమార్, ఎర్రంశెట్టి చలమంద, గద్దల చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కస్తూరి కిషన్‌ప్రసాద్, మామిడి అరవింద్, జిల్లా నాయకులు గన్న శ్రీనివాస్, దంతాల జవహర్, శివరాత్రి వెంకన్న, నక్కపోతు శ్రీనయ్య, కటకం నరసింహస్వామి, వాంకుడోతు వెంకన్న పాల్గొన్నారు.

వివేకానందుడితో దేశ ప్రతిష్ట విశ్వవ్యాప్తం

● సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నేరేడుచర్ల జూనియర్ కళాశాలలో వివేకానంద జయంతిని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయ బృందం

బొడ్రాయిబజార్ : మున్సిపల్ కార్యాలయంలో వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, జనవరి 12 : దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని, ఆయన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. స్వామి వివేకానంద 162వ జయంతిని వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షుడు అంగిరేకుల నాగార్జున అధ్యక్షతన శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పాల్గొని వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్య ద్వారా యువత చైతన్యవంతమవుతుందని, జాతికి జవసత్వాలు సిద్ధిస్తాయని చెప్పి విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహాయోగి వివేకానందుడు అని కొనియాడారు. అనంతరం జానపద పాటలు, నృత్యాలు, ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కౌన్సిలర్ తాహేర్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు సుంకరి రమేశ్, కొండపల్లి సాగర్‌రెడ్డి, వివేకానంద ఉత్సవ సమితి కార్యదర్శి నాగవెల్లి ప్రభాకర్, కోశాధికారి శ్రీధర్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ వెంపటి సురేశ్, ఈఈ జీకేడీ ప్రసాద్, జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : తొగర్రాయిలో వివేకానందుడి జయంతి వేడుకలు

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న సీఐ రామలింగారెడ్డి

ఘర్షణల నడుమ కోమరబండ మత్స్యసొసైటీ ఎన్నిక

● బీఆర్ఎస్ నాయకుడు రామారావుపై కాంగ్రెస్ వర్గీయుల దాడి

కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడ్డ బీఆర్ఎస్ నాయకుడు రామారావు

కోదాడ రూరల్, జనవరి 12 : కోమరబండ మత్స్య సొసైటీ ఎన్నికను అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య వివాదం తలెత్తడంతో ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. పోలీసులు లాఠీచార్జి చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. కాంగ్రెస్ వర్గీయుల దాడిలో బీఆర్ఎస్ నాయకుడు రామారావు గాయపడ్డాడు. మత్స్య సొసైటీలో మొత్తం 290 మంది సభ్యులు ఉండగా ఇటీవల ఓ సభ్యుడు మృతి చెందాడు. 289 మంది సభ్యులతో 9 మంది డైరెక్టర్లకు ఎన్నికలు నిర్వహించగా దేవపంగు వెంకట్, ఎస్కె సోందాబీ, కామళ్ల వెంకమ్మ, బత్తుల కృష్ణ, వీరబాబు, ఎస్కే నాగుల్ మీరా, చట్టు మురళి, వేముల వీరబాబు, దేవపంగు ముత్తయ్య గెలుపొందినట్లు ఎన్నికల అధికారి వి.అశోక్‌కుమార్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు శనివారం పాత గ్రామ పంచాయతీ, లేదా మత్స్య సొసైటీ కార్యాలయంలో నిర్వహించే అధ్యక్ష ఎన్నిక సమావేశానికి హాజరు కావాలని కోరారు.

అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితికి 200 కింటాళ్ల బియ్యం

బియ్యం లారీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమనర్సయ్య

బొడ్రాయిబజార్, జనవరి 12 : ప్రపంచంలోని హిందూ సాంప్రదాయం ఎంతో గొప్పది, పవిత్రమైనదని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. అయోధ్యలో ఈ 22న రామ మందిరం ప్రారంభం సందర్భంగా అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితికి 200 కింటాళ్ల బియ్యాన్ని శుక్రవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద అందజేసి ర్యాలీగా బియ్యం లారీని అయోధ్యకు పంపించారు. కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్, పర్వతం శ్రీధర్, మీలా వాసుదేవ్, సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, నూక వెంకటేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, సవరాల సత్యనారాయణ, పెద్దిరెడ్డి గణేశ్, మీలా వంశీ, పబ్బు ప్రకాశ్, మంచాల రంగయ్య, నాగవెల్లి ప్రభాకర్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, బెలిదె శ్రీనివాస్, పబ్బటి వేణుమాధవ్, సోమ అశోక్, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరీనాథ్, దేవరశెట్టి సత్యనారాయణ, ఇమ్మడి అంజయ్య, ఇమ్మడి సోమయ్య, రాంబాబు, గజ్జి ఉపేందర్, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తనిఖీ ప్రజా వేదికలో మాట్లాడుతున్న పీడీ కిరణ్

అర్వపల్లి, జనవరి 12 : జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా 450 మొక్కలు చనిపోయినట్లుగా గుర్తించారు. వాటి స్థానంలో మళ్లీ కొత్త మొక్కలు నాటాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఎన్ఎంఎంఎస్ యాప్ అటెండెన్స్‌కు మాస్టర్ అటెండెన్స్‌లో జరిగిన తేడా మొత్తం రూ.96 వేలను గుర్తించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, హెచ్ఆర్ మేనేజర్ ప్రవీణ్, అంబుడ్స్‌మెన్ లచ్చిరామ్‌నాయక్, ఏపీఓ ఆశారాణి, డీపీఓ అన్సారి, ఎంపీఓ సందీప్, ఏఈ శ్రీకాంత్, ఎస్ఆర్‌పీ కళ్యాణి, ఏపీఓలు శైలజ, ఉపేందర్, ఈసీ నగేశ్, టీఏలు యాదమ్మ, దీపిక, నాగమణి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు రద్దు చేయాలి

● ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

బొడ్రాయిబజార్, జనవరి 12 : రాష్ట్ర వ్యాప్తంగా విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేసి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమల్లోకి తేవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఐద్వా జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. అభయ హస్తం పథకానికి సంబంధించిన డబ్బులు రూ.600 కోట్లు ఎల్ఐసీ సంస్థలో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి సమభావన సంఘాల్లో ఉన్న సభ్యులకు పంచి పెట్టాలన్నారు. కేరళ తరహాలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులను పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మ, కుంకు ఆదిలక్ష్మి, అండం నారాయణమ్మ, బచ్చల కూరి మంగమ్మ, పిండిగ నాగమణి, షేక్ ఖాజాబి, దాసరి మంజుల, రమ, ఎల్గూరి లక్ష్మి, మమత, భాగ్యమ్మ, కొప్పుల రజిత పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

● అడిషనల్ డీసీపీ సురేందర్‌రెడ్డి

వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న అడిషనల్ డీసీపీ సురేందర్‌రెడ్డి, అడిషనల్ కమాండెంట్ కృష్ణయ్య

మఠంపల్లి, జనవరి 12 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని అడిషనల్ డీసీపీ సురేందర్‌రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ టీఎస్ పీఎఫ్ హైదరాబాద్ కె.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాంట్‌ఫోర్ట్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఏ రంగంలో వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలన్నారు. ఏ కోర్సు చదువాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ వినోద్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ పానుగోతు చత్రూనాయక్ పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో నూతన బోర్ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గోపాల్

పాలకవీడు, జనవరి 12 : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో, గ్రామ పంచాయతీ పరిధి కల్మటితండాలో నూతన బోర్లకు, సీసీ రోడ్డు పనులను ఎంపీపీ గోపాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఉర్సు ఉత్సవాలకు రూ.13 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు కాగా దర్గా గ్రామంలో భక్తులకు మంచినీటి సౌకర్యార్థం అవసరమైన మేరకు నూతన బోర్లు వేయిస్తున్నట్లు, కల్మటితండాలో ఎంపీ నిధులు రూ.4 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో దర్గా గ్రామ సర్పంచ్ రూపా పత్ గోరీ, ఎంపీటీసీ విజయ, సుబ్బారావు, మోతీలాల్, నరసింహారావు పాల్గొన్నారు.

భరోసా సెంటర్‌లో ఖాళీలకు దరఖాస్తులు

సూర్యాపేట సిటీ, జనవరి 12 : సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భరోసా సెంటర్‌లో ఖాళీగా ఉన్న సెంటర్ కో-ఆర్డినేటర్, ఏఎన్ఎం, లీగల్ సపోర్ట్ పర్సన్ ఉద్యోగాలకు తాత్కాలిక ప్రాతిపదికన అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లీగల్ సపోర్టింగ్ పర్సన్ కోసం 25-40 ఏండ్ల వయసు, విద్యార్హత ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం, ఏఎన్ఎంకు 25-35 ఏండ్లు, విద్యార్హత బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం కలిగి ఉండాలన్నారు. అలాగే సెంటర్ కో-ఆర్డినేటర్‌కు 25-45 సంవత్సరాల వయస్సు, సైకాలజీలో మాస్టర్ డిగ్రీ, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ విద్యార్హతతో పాటు అనుభవం ఉండాలని వెల్లడించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సువెన్ ఫార్మా వద్ద గల భరోసా సెంటర్‌లో ఈ నెల 20 వరకు దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీడీఓ విజయశ్రీ

కోదాడ రూరల్, జనవరి 12 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా అందిస్తున్న ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయశ్రీ అన్నారు. బేసిక్ కంప్యూటర్స్(డాటా ఎంట్రీ ఆపరేటర్), అకౌంట్ అసిస్టెంట్ (ట్యాలీ), కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్, ఆటోమొబైల్ -2 వీలర్ సర్వీసింగ్, సెల్‌ఫోన్ అండ్ ఎలాక్ట్రానిక్ వస్తువుల రిపేర్, ఎలక్ట్రీషియన్ (డొమెస్టిక్),సోలార్ సిస్టమ్ ఇన్‌స్టలేషన్ అండ్ సర్వీస్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. అర్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీయువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్‌లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ ఫొటోలతో ఈ నెల 17న యాదాద్రి జిల్లా, పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు http://www.srtri.com కి లాగిన్ అయి తెలుసుకోవచ్చన్నారు.

మట్టపల్లి నృసింహుడి హుండీ లెక్కింపు

హుండీ ఆదాయం లెక్కింపు

మఠంపల్లి, జనవరి 12 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయాన్ని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.మహేందర్‌కుమార్, గోపాలపురం ఆంజనేయస్వామి దేవాలయ ఈఓ టీవీ చలపతి ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కింపు చేపట్టినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ తెలిపారు. 105 రోజులకు గానూ ప్రధాన హుండీ ద్వారా రూ.15,55,000, అన్నదానం హుండీ ద్వారా రూ.99,920 మొత్తం రూ.16,54,920 ఆదాయం వచ్చినట్లు చెప్పారు.

బహిరంగ వేలం వాయిదా..

మట్టపల్లి క్షేత్రంలో తలనీలాల సేకరణ, పూలు అమ్మకం హక్కు కోసం వేలం నిర్వహించగా సరైన పాట రానందున వాయిదా వేసినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు ఈఓ తెలిపారు. మరొక రోజు వేలంపాట నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

బీజేపీ పాలనలో కార్మికులకు తీవ్ర అన్యాయం

● ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

బొడ్రాయిబజార్, జనవరి 12 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ వారిని వేధింపులకు గురి చేస్తున్నదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న మతోన్మాద బీజేపీకి, మద్దతు తెలిపే పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను ఆయుధంగా మలుచుకుని బీజేపీని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, గౌరవ సలహాదారు చామల అశోక్, ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్, ఎం.శ్యామ్‌సుందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోతు రాజారాం, జిల్లా సహాయ కార్యదర్శులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, జి.వి.రాజు, కోశాధికారి ఎస్.రాఘవరెడ్డి, నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు.

: సమీక్షా సమావేశంలో నాగారం మండల నాయకులు

సమీక్షా సమావేశానికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ తుంగతుర్తి నాయకులు

హైదరాబాద్ తరలిన బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి, జనవరి 12 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశానికి శుక్రవారం బీఆర్ఎస్ తుంగతుర్తి మండల నాయకులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని కవితారాములుగౌడ్, మండల నాయకులు దొంగరి శ్రీనివాస్, గుండగాని దుర్గయ్య, ఎంపీటీసీ కేతిరెడ్డి లతారెడ్డి, టీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు గునగంటి సంతోశ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ ఉన్నారు.

నాగారం : హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి బీఆర్ఎస్ నాగారం మండల నాయకులు తరలివెళ్లారు. వారిలో మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, సీనియర్ నాయకులు గుండగాని అంబయ్య, మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, చిల్లర చంద్రమౌళి, యారాల నరసింహారెడ్డి, ఈదుల కిరణ్‌కుమార్, చిప్పలపల్లి సోమయ్య, నాతి మహేశ్, మంచినీళ్ల మహేందర్, రాములు, మల్లేశ్ పాల్గొన్నారు.

బైతవోలు పీఏసీఎస్ చైర్మన్ ఎన్నికపై స్టే

చిలుకూరు, జనవరి 12 : బేతవోలు ప్రాథమిక సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌ను తొలగిస్తూ జిల్లా సహకార అధికారి ఇచ్చిన ఉత్తర్వులపై హైదరాబాద్ కో ఆపరేటివ్ ట్రిబునల్ కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినట్లుగా చైర్మన్ బాషం సైదులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. సంఘంలో ఎలాంటి అవినీతి జరుగలేదని, నిబంధనల ప్రకారమే పని చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కో ఆపరేటివ్ ట్రిబునల్ కోర్టును ఆశ్రయించగా తననే చైర్మన్‌గా కొనసాగించాలని స్టే ఇచ్చినట్లు వెల్లడించారు. అలాగే వైస్ చైర్మన్‌ను యధావిధిగా కొనసాగిస్తూ స్టే ఇచ్చినట్లు పేర్కొన్నారు.

బేతవోలు పీఏసీఎస్ తాత్కాలిక చైర్మన్‌గా రవీందర్‌రెడ్డి

చిలుకూరు మండల పరిధిలోని బేతవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన తాత్కాలిక చైర్మన్‌గా బేతవోలు గ్రామానికి చెందిన డైరెక్టర్ బజ్జూరి రవీందర్‌రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం సహకార సంఘంలో జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ రిజిస్టార్ అంజయ్య ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో సంఘం డైరెక్టర్లు రవీందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం పరిధిలో 11 మంది డైరెక్టర్లకు గాను 8 మంది డైరెక్టర్లు సమావేశంలో పాల్గొనడంతో తాత్కాలిక చైర్మన్‌ను ఎన్నుకున్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు : ఎస్ఐ పరమేశ్

నేరేడుచర్ల, జనవరి 12 : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని నేరేడుచర్ల ఎస్ఐ పరమేశ్ అన్నారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం జడ్పీటీసీ రాపోలు నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి రమ, ప్రముఖ క్రైస్తవ సంగీత దర్శకుడు వికే హెన్రీ, పాస్టర్ శ్యామ్ డేవిడ్, నాగరాజు, వినోద్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : కల్మల్‌చెర్వులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కేవీకే శాస్త్రవేత్త సుగంధి, వైస్ ఎంపీపీ ప్రమీల

కల్మల్‌చెర్వులో ముగ్గుల పోటీలు

గరిడేపల్లి, జనవరి 12 : మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా కేవీకే శాస్త్రవేత్త సుగంధి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి వ్యవహరించారు. ప్రథమ బహుమతి దామెర రాధ, ద్వితీయ బచ్చలకూరి కనకదుర్గ, తృతీయ జి.సుజాత, చతుర్థ బహుమతి కె.స్వాతి గెలుచుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతలు తెలంగాణ జైళ్ల శాఖ మాజీ ఐజీ బచ్చు సైదయ్య, ముక్కా పృథ్వీకుమార్, బచ్చలకూరి నాగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య, మహిళా అధ్యక్షురాలు అనంతు ప్రమీల, కోశాధికారి కుక్కునూరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు పోతురాజు చంద్రయ్య, బాలెన వెంకటకృష్ణ పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్ : జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించి ఆడి పాడారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎం.రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మై హోంలో ప్రమాదం కార్మికుడు మృతి

మేళ్లచెర్వు, జనవరి 12 : మై హోమ్ సిమెంట్స్ యూనిట్-4 ప్లాంట్ వద్ద శుక్రవారం ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్లాంట్ నిర్మాణ పనుల్లో భాగంగా హైడ్రాతో ఐరన్ మిషనరీ ఎత్తుతుండగా రోప్ తెగి కింద పనిచేస్తున్న బిహార్‌కు చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు హరినారాయణసింగ్ (48) పై పడింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన హరిసింగ్‌ను చికిత్స కోసం కోదాడకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

● ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్ రూరల్ : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుకై పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీఓ కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాసీల్దార్ నాగార్జున నరెడ్డి, ఎంపీఓ లావణ్య పాల్గొన్నారు.

నాగారం : పట్టభద్రులు తమ డిగ్రీ మెమో, ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఓటరు గుర్తింపు కార్డు, పాస్ ఫొటో, ఆధార్ కార్డు జతచేసి ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. 1 నవంబర్ 2020 లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు 6 ఫిబ్రవరి 2024 వరకు ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మేళ్లచెర్వు, జనవరి 12 : అప్పుల బాధతో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన గురువారం రాత్రి స్థానిక కీర్తి సిమెంట్స్ పరిశ్రమ కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల మండలం కందులవారిగూడేనికి చెందిన ఒంటెద్దు అశోక్‌రెడ్డి (33) ఏడేండ్లుగా కీర్తి సిమెంట్ పరిశ్రమలో జూనియర్ కెమిస్ట్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఆన్‌లైన్ బెట్టింగులతో అప్పుల పాలయ్యాడు. ఈ క్రమంలో తన భార్య, కూతురును గురువారం పుట్టింటి దగ్గర దింపి వచ్చాడు. రాత్రి పొద్దుపోయాక ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి

చింతలపాలెం, జనవరి 12 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గుడిమల్కాపురం గ్రామ సమీపంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.